प्रेस प्रकाशनी PRESS RELEASE

भारतीय रिज़र्व बैंक
RESERVE BANK OF INDIA

वेबसाइट : www.rbi.org.in/hindi
Website : www.rbi.org.in
ई-मेल/email : helpdoc@rbi.org.in

**संचार विभाग,** केंद्रीय कार्यालय, शहीद भगत सिंह मार्ग, फोर्ट, मुंबई - 400 001
**Department of Communication**, Central Office, Shahid Bhagat Singh Marg, Fort, Mumbai - 400 001 फोन/Phone: 022 - 2266 0502

**తేదీ: 08/08/2024**

## నిధి సహకార బ్యాంక్ లిమిటెడ్, అహ్మదాబాద్, గుజరాత్ వారిపై భారతీయ రిజర్వ్ బ్యాంక్ ద్రవ్య జరిమానా విధింపు

‘డైరెక్టర్లకు, బంధువులకు, వారికి సంబంధించిన వ్యాపార సంస్థలకు ఋణాలు మరియు అడ్వాన్సులు’ లకు సంబంధించి ఆర్బీఐ రూపొందించిన నిర్దిష్ట మార్గనిర్దేశాలను అనుసరించకపోవడం వలన రిజర్వ్ బ్యాంక్ తనకు బ్యాంకింగ్ నియంత్రణ చట్టం -1949 లోని సెక్షన్ 47A(1)(c) తో పాటు 46(4)(i) మరియు సెక్షన్ 56 ల ద్వారా సంక్రమించిన అధికారం ఆధారంగా ఆగస్ట్ 5, 2024 తేదీన జారీ చేసిన ఒక ఉత్తర్వు ద్వారా నిధి సహకార బ్యాంక్ లిమిటెడ్, అహ్మదాబాద్, గుజరాత్, (బ్యాంకు) వారి పై రూ.

₹50 వేలు (యాభై వేల రూపాయలు) ద్రవ్య జరిమానా విధించడమైనది.మార్చి 31, 2023 నాటికి బ్యాంక్ యొక్క ఆర్థిక స్థితికి సంబంధించి ఆర్బిఐ చట్టబద్ధమైన తనిఖీని నిర్వహించింది. ఈ పర్యవేక్షణ లో భాగంగా ఆర్బీఐ రూపొందించిన మార్గదర్శకాలను అనుసరించుటలో వైఫల్యానికి బ్యాంకు పై ఎందుకు జరిమానా విధించరాదో వివరణ ఇవ్వవలసిందిగా నోటీసు జారీచేయడమైనది. భారతీయ రిజర్వ్ బ్యాంకు నోటీసుకు బ్యాంకు వారి వివరణ పొందిన తరువాత, మరియు బ్యాంకుతో సంప్రదింపుల్లో భాగంగా వారి మౌఖిక వివరణ పరిగణించిన పిమ్మట, అలాగే బ్యాంకు సమర్పించిన అదనపు సమాచారం పరిశీలించిన పిదపబ్యాంకు, డైరెక్టర్ల బంధువులు హామీదారులుగా రుణాలను మంజూరు చేసిందన్న అభియోగం నిజమని ఆర్బిఐ గుర్తించినందున బ్యాంకు పై విధించిన నగదు జరిమానా యోగ్యమైనది, సహేతుకమైనదిగా నిర్ధారించడమైనది.

ఇట్టి చర్య బ్యాంక్ నిర్దిష్ట నిబంధనలను పాటించడంలో లోపాలకు గాను తీసుకున్న చర్య మాత్రమే, ఇది ఆ బ్యాంక్ తన ఖాతాదారులతో నెరిపిన ఎటువంటి ఇతర ఒప్పందాల చెల్లుబాటు లేదా లావాదేవీల విషయాలకు గానీ ఉద్దేశించినది కాదు, అంతేగాక ఈ ద్రవ్య పెనాల్టీని విధించడం వలన బ్యాంకు పై ఆర్బీఐ చేపట్టే ఇతర చర్యలపై ఎటువంటి పక్షపాతం వహించదు.

**(పునీత్ పంచోలి)**

**ముఖ్య కార్యనిర్వహణాధికారి**

**పత్రికా విడుదల: 2024-2025/856**